## చిలకమర్రి లక్ష్మీనరసమ్మ గారితో ఇంటర్వ్యూ

లక్ష్మీ నరసమ్మ వయసు 91 సం॥లు కపిలేశ్వరపురం జమీందారిణిగారి పిల్లలకు విజయ లక్ష్మమ్మ గారు ఒక రాణి. ఉయ్యూరు రాణిగారికి జగదీశ్వరమ్మగారు భూదేవమ్మగారు. వారికి బొబ్బిలి వీణ మీద చెప్పేదాన్ని.

130/- నెలకు ఇచ్చేవారు. పండగలకు బట్టలిచ్చేవారు. పిండివంటలు సామాను పంపేవారు. ఒకటేమిటి సమస్తం ఇచ్చేవారు.

గుఱ్ఱపు బగ్గీ మీద తీసుకెళ్ళేవారు. ఒక్కొక్కప్పుడు కార్లో కూడా తీసుకెళ్ళేవారు.

దివాన్జీగారింట్లో ముందుభాగంలో దీవాన్‌జీ గారుంటే వెనుకభాగంలో మేం ఉండేవారం. రాజావారే ఇచ్చారు. కొల్లాపురం రాణిగారికి కూడా చెప్పాను పేరు గుర్తు లేదు.

అక్కడి దివాణంలో మా తాతగారు దొడ్డాచార్యులు గారుండేవారు. ఆయన దేముడికి పూజాదికాలు చేస్తూ రాజావారికి తీర్థ ప్రసాదాలు ఇస్తూండేవారు. నా మనుమరాలికి వీణ వచ్చును. అమ్మలకి చెప్పించండి అని ఈయన సిఫార్సు చేసారు. అప్పుడు నన్ను పిలిపించారు డబ్బిచ్చి.

అప్పుడు నా వయసు 30 ఏళ్ళు. మాజీవీడులో రాణిగారి దివాణంలో సంగీతం చెప్పేదాన్ని. విజయ లక్ష్మమ్మ జగదీశ్వరమ్మ గారు ఇద్దరూ అప్పచెల్లెళ్ళు. 10 గంటల కల్లా భోజనం చేసి ఉయ్యూరు ఎస్టేటుకి వెళ్ళేదాన్ని అక్కడ ఉండి ఇంటికొచ్చి కాఫీ తాగి మళ్ళీ కపిలేశ్వర పురం ఎస్టేటుకి వెళ్ళేదాన్ని. ఎవళ్ళ వీణలు వాళ్ళకుండేవి.